# నమస్తే తెలంగాణ
DISTRICT SUPPLEMENT

# సూర్యాపేట

గురువారం 19 అక్టోబర్ 2023
THURSDAY, OCTOBER 19, 2023
SURYAPET
పేజీలు : 12
PAGES









సూర్యాపేట జనరల్ దవాఖానలో ఓపీ కోసం క్యూలో నిలబడ్డ జనం



# సర్కారు వైద్యానికి క్యూ

## నాడు 8వేలు.. నేడు 85వేలకు చేరిన ఓపీ సేవలు

4లో..

స్వరాష్ట్రంలో బలోపేతమైన ప్రభుత్వ దవాఖానలు

గ్రామ స్థాయి నుంచి జిల్లా స్థాయికి చేరువైన ఆధునిక వైద్యం

ఎక్కడికక్కడ పల్లె, బస్తీ దవాఖానల ఏర్పాటు.. జిల్లా కేంద్రంలో మెడికల్ కళాశాల

అందుబాటులో అత్యాధునిక పరికరాలు..

అన్ని రోగాలకు చికిత్సలు

ప్రభుత్వ వైద్యంపై ప్రజల్లో పెరిగిన నమ్మకం..

తగ్గిన వైద్య ఖర్చులు

తెలంగాణ రాష్ట్రం ఏర్పాటు తర్వాత వైద్యరంగంలో విప్లవాత్మక మార్పులు వచ్చాయి. పేదలకు అత్యాధునిక వైద్యం అందించేందుకు సీఎం కేసీఆర్ ప్రభుత్వ దవాఖానలను బలోపేతం చేశారు. డాక్టర్లు, వైద్య సిబ్బందిని పూర్తిస్థాయిలో నియమించారు. అన్ని రకాల వైద్య పరికరాలను సమకూర్చడంతో డయాగ్నోస్టిక్స్‌తోపాటు శస్త్ర చికిత్సలు చేస్తున్నారు. దాంతో కార్పొరేట్ స్థాయిలో వైద్య సేవలు అందుతున్నాయి. నాడు నేను రాను బిడ్డో సర్కారు దవాఖానకు అన్నవారే ప్రభుత్వ ఆస్పత్రులకు క్యూ కడుతున్నారు. దాంతో ఓపీ సేవలు పదింతలు పెరిగాయి. 2014కు ముందు సూర్యాపేట జిల్లాలోని నాలుగు నియోజకవర్గాల్లో ఒక నెలలో 8వేలకు మించి ఓపీ సేవలు ఉండకపోగా నేడు 85 వేలకుపైగా నమోదవుతున్నాయి. నాడు పది మంది కూడా అడ్మిట్ అయ్యి చికిత్స పొందకపోగా నేడు వేల మంది అడ్మిట్ అయ్యి సంతోషంగా ఇంటికి వెళ్తున్నారు. ఇక విస్తృతంగా పల్లె, బస్తీ దవాఖానలతోపాటు జిల్లా కేంద్రంలో మెడికల్ కళాశాల అందుబాటులోకి రావడంతో ఆధునిక వైద్యం ప్రజలకు చేరువైంది.

– సూర్యాపేట, అక్టోబర్ 18 (నమస్తే తెలంగాణ)

# పేదలకు సన్న బియ్యం

## రేషన్ కోటాలో సన్న బియ్యం ఇవ్వనున్న ప్రభుత్వం

మేనిఫెస్టోలో పొందుపర్చిన బీఆర్ఎస్

5లో..

ఉమ్మడి జిల్లాలో 10.06 లక్షల కార్డులు

32.15లక్షల మందికి ప్రయోజనం

హర్షం వ్యక్తం చేస్తున్న సామాన్య ప్రజలు



తెల్ల రేషన్ కార్డు ఉన్న ప్రతి కుటుంబానికీ సన్నబియ్యం అందజేసేలా సీఎం కేసీఆర్ నిర్ణయించారు. వచ్చే ప్రభుత్వంలో అమలు చేస్తామని బీఆర్ఎస్ మ్యానిఫెస్టోలో ప్రకటించారు. దాంతో రానున్న రోజుల్లో తాము కూడా సన్నబియ్యమే తినే అవకాశం ఉన్నదని సామాన్య ప్రజలు సంతోషం వ్యక్తం చేస్తున్నారు. పేదలకు రూపాయికి కిలో బియ్యాన్ని నాటి సీఎం దివంగత ఎన్టీఆర్ దగ్గర చేస్తే, అదే పేదలకు సన్న బియ్యం ఇస్తామని ప్రకటించి నేటి సీఎం కేసీఆర్ మరింత దగ్గర చేసే విధంగా ఈ నిర్ణయం తీసుకున్నారు. ప్రస్తుతం ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా 32 లక్షల మందికి ఈ ప్రయోజనం చేకూరనున్నది. ప్రతి నెలా 32,15,799 మందికి 19,294 మెట్రిక్ టన్నుల బియ్యం అందజేస్తుండగా, బీఆర్ఎస్ సర్కార్ హ్యాట్రిక్ కొట్టాక వచ్చే ఆర్థిక సంవత్సరం నుంచి వీరందరికీ సన్న బియ్యం అందనుంది.

– నల్లగొండ ప్రతినిధి, అక్టోబర్18 (నమస్తే తెలంగాణ)

# ఎన్నికల టూరిస్టులను నమ్మొద్దు

నియోజకవర్గమే నా కుటుంబం

బీఆర్ఎస్ అధికారంలో ఉంటేనే అభివృద్ధి

ఎమ్మెల్యే బొల్లం మల్లయ్య యాదవ్

గోండ్రియాలలో ఎన్నికల ప్రచారం ప్రారంభం

7లో..



అనంతగిరి మండలం గోండ్రియాలలో ఎన్నికల ప్రచారం ప్రారంభించి అవ్వతో ఆప్యాయంగా మాట్లాడుతున్న బీఆర్ఎస్ అభ్యర్థి, ఎమ్మెల్యే బొల్లం మల్లయ్య యాదవ్



నేరేడుచర్ల : బీఆర్ఎస్ పార్టీ బూత్ కమిటీ సమావేశంలో మాట్లాడుతున్న బీఆర్ఎస్ అభ్యర్థి, ఎమ్మెల్యే శానంపూడి సైదిరెడ్డి, పక్కన నియోజకవర్గ ఎన్నికల ఇన్‌చార్జి తిప్పన విజయ సింహారెడ్డి

2లో..

# ప్రతి కార్యకర్త కథానాయకుడు కావాలి

ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలి

ఓట్లు అడిగే దమ్ము, ధైర్యం బీఆర్ఎస్‌కే ఉంది

ఉత్తమ్ మాయ మాటలు నమ్మొద్దు

మరోసారి ఆశీర్వదించండి.. మరింత అభివృద్ధి చేస్తా..

బీఆర్ఎస్ బూత్ కమిటీ సమావేశంలో ఎమ్మెల్యే శానంపూడి సైదిరెడ్డి

# డిజిటల్ లావాదేవీలపై నిఘా

## ఎన్నికల నేపథ్యంలో బ్యాంకు సిబ్బందితో ప్రత్యేక సెల్ ఏర్పాటు

కలెక్టర్ వెంకట్రావ్, ఎస్పీ రాహుల్ హెగ్డే సమీక్ష

8లో..

